Andhra Jyothi D- 23/05/15

## మెట్రో పిల్లర్లపై పోస్టర్లు అంటించడం నిషేధం: సీఎం

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: నగరంలో చేపడుతున్న మెట్రో రైలు ప్రాజెక్టుకు చెందిన పిల్లర్‌లపై పోస్టర్లు అంటించవద్దని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. శుక్రవారం నగరంలో జరిగిన స్వచ్ఛ హైదరాబాద్ సమీక్షా సమావేశంలో మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెట్రో ప్రాజెక్టు పిల్లర్లపై ఇష్టారాజ్యంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు పోస్టర్లను అంటిస్తున్నారు. దీనివల్ల మెట్రో ప్రాజెక్టుకు ఉన్న అందం దెబ్బతింటోంది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటే బావుంటుందన్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి ఇకనుంచి మెట్రో పిల్లర్లపై తమ పార్టీకి చెందిన నాయకులు ఎవరూ పోస్టర్లు అంటించరని తెలిపారు. అదేవిధంగా ఇతర పార్టీల నాయకులు కూడా అంటించకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామన్నారు.నగరంలోని ఇతర బహిరంగ ప్రదేశాలలో అనుమతి లేకుండా పోస్టర్లు అంటించరాదని సూచించారు.

Sakshi DT 23/05/15

# 'మెట్రో'పై నా పోస్టర్లొద్దు: సీఎం

సాక్షి,సిటీబ్యూరో: మెట్రో రైలు పిల్లర్లపై తన ఫొటోలు, టీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధించిన పోస్టర్లు అంటించడంపై నిషేధం విధించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంపై శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో హెచ్ఎంఆర్ ఎండీ చేసిన ఈ సూచనను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మెట్రో ప్రాజెక్టు పిల్లర్ల అందాన్ని దెబ్బతీసేలా పోస్టర్లు అంటించొద్దని సూచించారు. నగరంలోని ఇతర బహిరంగ ప్రదేశాల్లోనూ పోస్టర్లు అతికించడం ద్వారా నగర స్వచ్ఛత దెబ్బతింటుందని సీఎం అభిప్రాయపడినట్లు హెచ్ఎంఆర్ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.